క్లుప్తంగా

సీఐకి వీడ్కోలు

కరీంనగర్‌క్రైం: కరీంనగర్ రూరల్ సీఐగా పని చేసి చొప్పదండి సీఐగా నియమకమైన ప్రదీప్ కుమార్‌కు శనివారం సాయంత్రం నగరంలోని ఒక హోటల్‌లో రూరల్ సర్కిల్ పోలీసులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. సీఐని శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, రూరల్, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్కారం



శ్రీనును సత్కరిస్తున్న నరేందర్‌రెడ్డి

సప్తగిరికాలనీ(కరీంనగర్): సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన పంజాల శ్రీనివాస్‌ను శనివారం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వుట్కూరి నరేందర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, సీపీఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై ఆసక్తితో ఏఐఎస్ఎఫ్‌లో చేరి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యారంగంలో మార్పుల కోసం అనేక పోరాటాలు చేశారని అన్నారు. సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు పాల్గొన్నారు.

సన్మానం

విద్యానగర్(కరీంనగర్): ఆర్టీసీ కరీంనగర్ బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ గుండ సురేశ్, కరీంనగర్ రీజనల్ అకౌంట్స్ ఆఫీసర్ మహమ్మద్ జియావొద్దీన్ శనివారం ఉద్యోగ విరమణ చేశారు. రీజనల్ మేనేజర్ కార్యాలయంలో వీరికి అధికారులు విరమణ అభినందన పత్రంతోపాటు సంస్థ తరఫున బహుమతులను అందజేసి శాలువాలతో సన్మానించారు. రీజనల్ మేనేజర్ బి.రాజు, పర్సనల్ ఆఫీసర్ జి.సత్యనారాయణ, డిపో మేనేజర్లు ఐ.విజయమాధురి, మామిడాల శ్రీనివాస్, వివిధ డిపోల మేనేజర్లు పాల్గొన్నారు.

సైనికుడికి సన్మానం



ఆరిఫ్‌ను సన్మానిస్తున్న తాజ్

కరీంనగర్ కార్పొరేషన్: ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న సైనికుడు మహమ్మద్ ఆరిఫ్‌ను కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ తాజొద్దీన్ ఆధ్వర్యంలో సన్మానించారు. పెద్దపల్లికి చెందిన ఆరిఫ్ శనివారం కరీంనగర్‌కు రాగా.. మైనార్టీ సెల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు నేహాల్ అహ్మద్, మొహమ్మద్ ఖలీమొద్దీన్, ఆరిఫ్‌ఖాన్, జాహెద్, అబ్దుల్ ఖాదర్, ఎండీ ఆసిఫ్, షబ్బీర్, మాజిద్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

అత్యుత్తమ సేవలతోనే గుర్తింపు

కరీంనగర్ అర్బన్: ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అత్యుత్తమ సేవలందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.లక్ష్మణ్‌కుమార్ అన్నారు. 36 సంవత్సరాలుగా పలుచోట్ల పని చేసి అటు అధికారులు, ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న రాజ్‌కుమారే అందుకు నిదర్శనమని తెలిపారు. ఐ అండ్ పీఆర్‌లో జూనియర్ అసిస్టెంట్ రాజ్‌కుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ జేఆర్ఈ ఉషారాణి, రిటైర్డ్ సీఏ సత్యనారాయణ, డిప్యూటీ ఇంజనీర్ నర్సింగ్‌రావు, సమాచార శాఖ రిటైర్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ అర్బన్: ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖలో 35 సంవత్సరాలుగా విధులు నిర్వహించి సీఈవోగా ఉద్యోగ విరమణ చేస్తున్న కాచం శ్రీనివాస్‌కు సన్మాన మహోత్సవాన్ని నిర్వహించారు. దేవాదాయ సహాయ కమిషనర్ సుప్రియ మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ అనేది సహజమన్నారు. లక్ష్మణరావు, సర్దార్ హర్మిందర్‌సింగ్ పాల్గొన్నారు.

వేదికపై బీజేపీ నాయకులు ఎందుకు..

విద్యానగర్(కరీంనగర్): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు తన ఎంపీ నిధులతో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన డ్రిల్లింగ్ మిషన్ల పంపిణీ అధికారిక కార్యక్రమంలో బీజేపీ శ్రేణులకు వేదికపై అవకాశమివ్వడాన్ని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు శనివారం ఒక ప్రకటనలో అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ మేయర్లు వై.సునీల్‌రావు, డి.శంకర్‌తోపాటు మాజీ కార్పొరేటర్లను వేదికపైకి అవకాశం కల్పించిన మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేయర్, కార్పొరేటర్ల పదవీ కాలం ముగిసిందని, వారి పేర్లు బోర్డుపై నుంచి తొలిగించాలన్నారు.

అబాకస్‌తో గణితంలో ప్రావీణ్యం

- సులువుగా లెక్కల సాధన
- మెదడు చురకుదనంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుదల
- బాలభవన్‌లో చిన్నారులకు శిక్షణ



అబాకస్‌లో శిక్షణ పొందుతున్న చిన్నారులు

కరీంనగర్‌కల్చరల్: మనసులనే కంప్యూటర్‌గా మలచుకొని సంక్లిష్టమైన లెక్కల్ని సైతం వేగంగా చేసే పద్ధతినే అబాకస్ అంటారు. అబాకస్‌ను అంకగణితంలో సంకలనం, వ్యవకలనం, గుణకారం, భాగహారం వంటి చతుర్విధ ప్రక్రియలను సులువుగా చేయొచ్చు. బాలభవన్‌లో చిన్నారులు అబాకస్‌లో శిక్షణ తీసుకుంటూ సులువుగా లెక్కలు చేస్తూ అందరినీ అబ్బురపరుస్తున్నారు.

గణితంలో చురుకుదనంతోపాటు చాలా తొందరగా గణిత సమస్యలు సాధన చేసేందుకు జ్ఞాపకశక్తి పెంచుకోవడానికి అబాకస్ చాలా ఉపయోగపడుతుంది. అబాకస్ వల్ల కేవలం గణితమే కాకుండా అన్ని సబ్జెక్టుల్లో ప్రావీణ్యం పెంపొందించుకోవచ్చు. ఏకాగ్రత, వినికిడి శక్తి, జ్ఞాపకశక్తి బ్రెయిన్ పవర్ పెరుగుతుంది. గణితం మీద ఉన్న భయాన్ని పోగొడుతుంది. లాజికల్ థింకింగ్ పవర్, రైట్ బ్రెయిన్ డెవలప్మెంట్, అక్యురసీ పవర్ కూడా పెరుగుతుంది. పెన్సిల్, పెన్, క్యాలిక్యులేటర్ ఇలాంటి వాటిని వాడకుండా బ్రెయిన్‌తోనే ప్రాబ్లమ్స్‌ని ఫాస్ట్‌గా చేయొచ్చు. అబాకస్ వల్ల పిల్లలకు గణితం మీద మక్కువ పెరుగుతుంది.

ప్రాబ్లమ్స్ తొందరగా సాల్వ్



బాలభవన్‌లో మూడేళ్లుగా అబాకస్, డ్యాన్స్, సంగీతం నేర్చుకుంటున్న. అబాకస్ నేర్చుకోవడం వల్ల గణితంలో మెలకువలతో ప్రాబ్లమ్స్ తొందరగా సాల్వ్ చేస్తున్న. దీనివల్ల ఏకాగ్రత కూడా పెరిగింది.
– శ్రీహితరెడ్డి, కరీంనగర్

జ్ఞాపకశక్తి పెరుగుదల



అబాకస్ అభ్యాసం వల్ల నాకు గణితం లెక్కలు చాలా సులువుగా తొందరగా చేయగలుగుతున్న. దీనివల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి కూడా పెరిగింది. మ్యాథ్స్ టెక్నిక్స్ వల్ల ప్రాబ్లం తొందరగా సాల్వ్ చేస్తున్న.
– వివాన్

బ్రెయిన్, లాజికల్ థింకింగ్ పవర్ పెరుగుతుంది



అబాకస్‌తో విద్యార్థులు తొందరగా గణితంలో మెలకువలు నేర్చుకోవచ్చు. అబాకస్ సాధన వల్ల బ్రెయిన్, లాజికల్ థింకింగ్ పవర్ పెరుగుతుంది. కేవలం స్కూల్‌లో చెప్పే సబ్జెక్టు మాత్రమే కాకుండా అబాకస్ లాంటివి నేర్పించడం వల్ల వారికి మంచి భవిష్యత్ ఉంటుంది. అబాకస్ ఆరేళ్ల నుంచి 14 సంవత్సరాల వరకు పిల్లలు నేర్చుకోవచ్చు.
– రాధిక, టీచర్

ఫాస్ట్‌గా చేస్తా



అబాకస్, డ్రాయింగ్, మ్యూజిక్ నేర్చుకుంటున్న. అబాకస్ నేర్చుకోవడం వల్ల నేను ముందుకన్నా ఫాస్ట్‌గా లెక్కలు చేయగలుగుతున్న. మైండ్ షార్ప్ అవుతోంది.
– శ్లోకాహాన్, కరీంనగర్

గణితంలో మెలకువలు



అబాకస్ నేర్చుకుంటున్న. అబాకస్ వల్ల నేను ముందు కన్నా ఫాస్ట్‌గా లెక్కలు చేయగలుగుతున్న. గణితంలో మెలకువలతో ప్రాబ్లమ్స్ తొందరగా సాల్వ్ చేస్తున్న. ప్రభుత్వానికి ధన్యవాదాలు.
– మౌర్య

ఉత్సాహంగా 2డే క్రికెట్ లీగ్



అక్రమ్(132 పరుగులు)



కార్తీక్(ఫస్ట్ ఇన్నింగ్స్ 106, సెకండ్ ఇన్నింగ్ 42)

కరీంనగర్‌స్పోర్ట్స్: కరీంనగర్ డిస్ట్రిక్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో పలు మైదానాల్లో జరుగుతున్న 2డే క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా, ఉల్లాసవంతమైన వాతావరణంలో జరుగుతున్నాయి. పలు జట్ల క్రీడాకారులు ఫోర్లు, సిక్స్‌లు కొడుతూ మైదానంలో పరుగుల పంట పండించారు. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి జట్టుకు చెందిన అక్రమ్ 132 పరుగులతో లీగ్‌లో తొలి సెంచరీని నమోదు చేశాడు. కరీంనగర్ టౌన్ జట్టుకు చెందిన అనిరుధ్ 87 పరుగులు చేసి ఔరా అనిపించాడు. కరీంనగర్, వేములవాడలో శనివారం మూడు మ్యాచ్‌లను నిర్వహించారు.

పెద్దపల్లి, మంథని, రామగుండం జట్టు విజయం

కరీంనగర్ సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాల మైదానంలో పెద్దపల్లి, మంథని, రామగుండం వర్సెస్ మానకొండూర్, హుస్నాబాద్, హుజూరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన మానకొండూర్, హుస్నాబాద్, హుజూరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 37 ఓవర్లలో 134 పరుగులు చేసి ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన పెద్దపల్లి, మంథని, రామగుండం జట్టు 47 ఓవర్లలో 304 పరుగులు చేసి ఆలౌట్ అయింది. జట్టులో నిఖిలేంద్ర 85 పరుగులతో రాణించాడు. సెకండ్ ఇన్నింగ్స్ ఆరంభించిన మానకొండూర్, హుస్నాబాద్, హుజూరాబాద్ జట్టు 86 పరుగులు చేసి ఆలౌట్ అయింది. పెద్దపల్లి, మంథని, రామగుండం జట్టు 81 పరుగులతో విజయం సాధించింది.

రెండో మ్యాచ్ డ్రా..

రెండో మ్యాచ్ కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ మైదానంలో జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి వర్సెస్ కరీంనగర్ టౌన్ మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన కరీంనగర్ టౌన్ జట్టు 34.4 ఓవర్లలో 128 పరుగులు చేసి ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 27 ఓవర్లలో 234 పరుగులు చేసి ఆలౌట్ అయింది. సెకండ్ ఇన్నింగ్ ప్రారంభించిన కరీంనగర్ టౌన్ జట్టు 40 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 280 పరుగులు చేసింది. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి జట్టు సెకండ్ ఇన్నింగ్స్‌లో 8 వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రాగా ముగించింది.

8 వికెట్ల విజయం

మూడో మ్యాచ్ వేములవాడలో సిరిసిల్ల, వేములవాడ వర్సెస్ కరీంనగర్ రూరల్, చొప్పదండి జట్ల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన సిరిసిల్ల, వేములవాడ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కరీంనగర్ రూరల్, చొప్పదండి జట్టు 47.2 ఓవర్లలో 234 పరుగులు చేసి ఆలౌట్ అయింది. సెకండ్ ఇన్నింగ్ ప్రారంభించిన సిరిసిల్ల, వేములవాడ జట్టు 25 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 108 పరుగులు చేసింది. కరీంనగర్ రూరల్, చొప్పదండి జట్టు సెకండ్ ఇన్నింగ్స్‌లో 9 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 45 పరుగులు చేసింది. కరీంనగర్ రూరల్, చొప్పదండి జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. సిరిసిల్ల, వేములవాడ జట్టులో కార్తీక్ తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 42 పరుగులు చేసినా జట్టుకు విజయం అందించలేకపోయాడు.

ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు విరమించుకోవాలి

సప్తగిరికాలనీ(కరీంనగర్): ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవాల నరహరి, చకినాల రాంమోహన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే.. మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదింపునకు ఉత్తర్వులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు.

విద్యానగర్(కరీంనగర్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, అభ్యసనా సామర్థ్యాలను పెంచాలని, అందుకు ఉపాధ్యాయులే బాధ్యత వహించాలని చెప్పిన అధికారులు సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను లేకుండా చేయడం శోచనీయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. జూన్ 13 నాటికే సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని ఉత్తర్వులు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కేఎఫ్ జావేద్ డిమాండ్ చేశారు.

విధుల నుంచి తొలగించాలి

విద్యానగర్(కరీంనగర్): పేద, దళిత విద్యార్థులపై వివక్ష చూపుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన సాంఘిక సంక్షేమ గురుకుల రాష్ట్ర కార్యదర్శి అలుగు వర్షిణిని వెంటనే విధుల నుంచి తొలగించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్, జిల్లా నాయకులు అభిలాష్, జీవన్ రాఘవేందర్, రాజు అరవింద్ శనివారం డిమాండ్ చేశారు.

అశాస్త్రీయ వైద్య విధానాన్ని ప్రోత్సహించడం దురదృష్టకరం

కరీంనగర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం వైద్య విధానాలను అశాస్త్రీయంగా కలిపే ప్రయత్నంలో తన ప్రణాళికలతో ముందుకు సాగడం దురదృష్టకరమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) జిల్లా అధ్యక్షుడు ఎనమల్ల నరేశ్, సెక్రటరీ నవీన్‌కుమార్, ట్రెజరర్ విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీబీఎస్, బీఏఎంఎస్‌లను కలిపే మొదటి ఇంటిగ్రేటివ్ కోర్సును పాండిచ్చేరిలోని ప్రముఖ సంస్థ జిప్‌మర్‌లో ప్రారంభించనున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయన్నారు. దీనిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కరీంనగర్ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పరస్పర విరుద్ధమైన వ్యవస్థలను కలపడం అనేది తిరిగి పొందలేని విపత్తు అని ఐఎంఏ అనేకసార్లు ఎత్తి చూపిందన్నారు. 1947లో కేవలం 32 సంవత్సరాలుగా ఉన్న భారతీయుడి ఆయుర్దాయం 2025 నాటికి 70.8 సంవత్సరాలకు పెరిగిందని అన్నారు. టీకాలు, ఆంటిబయోటిక్, ఇతర ఔషధాలు గణనీయమైన పాత్ర పోషించాయన్నారు.

ట్రాక్టర్ యజమానుల బైండోవర్



ట్రాక్టర్ యజమానులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ నిరంజన్‌రెడ్డి

కరీంనగర్‌రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులను శనివారం రూరల్ పోలీసులు తహసీల్దార్ రాజేశ్ ఎదుట బైండోవర్ చేశారు. మరోసారి అక్రమ రవాణాకు పాల్పడితే రూ.లక్ష జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించేట్లు సొంత పూచీకత్తుపై బైండోవర్ చేసినట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

సరదాగా మొదలెడితే.. ప్రాణాల మీదికొస్తుంది



మాట్లాడుతున్న డాక్టర్ లోకేశ్

కరీంనగర్‌టౌన్: పొగాకు వాడకాన్ని సరదాకు మొదలుపెడితే.. అది ప్రాణాల మీదకు వస్తుందని మెడికవర్ వైద్యులు అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని కళాభారతిలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొగాకు ఉత్పత్తులైన సిగరెట్, బీడీ, పాన్ మసాలా, జర్దా, గుట్కా, తంబాకు వాడకం మొదట కిక్కు కోసం ప్రారంభిస్తున్నారని, అదే వ్యసనంగా మారి పక్షవాతం, శ్వాసకోశ వ్యాధులు, నియోనియా, కార్డియో మస్కులర్ వ్యాధులు, కొలెస్ట్రాల్ పెరిగి హార్ట్ స్ట్రోక్, నోటి క్యాన్సర్, ఊపిరితిత్తులు, యూరిన్ బ్లాడర్ క్యాన్సర్ సంభవించి ప్రాణాలను హరిస్తుందన్నారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేశ్, క్రిటికల్ కేర్ హెచ్‌వోడీ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

విద్యానగర్(కరీంనగర్): పొగాకు, ఇతర మత్తు పదార్థాలు, వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆర్టీసీ కరీంనగర్ జోనల్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ ఏవీ గిరిసింహారావు అన్నారు. ప్రపంచ పొగాకు నియంత్రణ దినోత్సవం సందర్భంగా శనివారం జోనల్ హాస్పిటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. బీడీ, సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలా విరివిగా లభించడంతో వాటికి యువత బానిసవుతోందన్నారు.

కరీంనగర్‌టౌన్: స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం పురస్కరించుకొని సే నో టు టొబాకో అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, ఏసీవో సంపత్‌కుమార్, ఏవో శ్రావణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బి.మహేశ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలీసులు అడ్డుకోవడం సరికాదు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్‌కార్పొరేషన్: జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం సందర్భంగా మంత్రులను కలవడానికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కిమ్‌ఫహాద్ అన్నారు. శనివారం నగరంలోని తారక కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రులను కలిసేందుకు శాంతియుతంగా వెళ్తున్న వారిని అడ్డుకోవడం రాజ్యాంగవిరుద్ధమన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పురమల్ల శ్రీనివాస్‌పై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరేందుకే వెళ్లారని, పోలీసుల చర్య సరికాదని అన్నారు. పురమల్ల శ్రీనివాస్‌పై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలభద్రి శంకర్ డిమాండ్ చేశారు.



కరీంనగర్ కార్పొరేషన్: నగరపాలక సంస్థ 9వ డివిజన్ పరిధి కోతిరాంపూర్‌లోని వరసిద్ధినగర్ సొసైటీలో నడి రోడ్డుపై చాంబర్ ప్రమాదకరంగా మారింది. సీసీ రోడ్డుపై ఉన్న ఈ చాంబర్ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో వాహనదారులు అందులో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. పైగా అందులో చెత్తాచెదారం కూడా చేరుతోంది. చాంబర్ మూతను సరి చేసేవాళ్లు లేకపోవడంతో కాలనీవాసులు, ఈ రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి చాంబర్‌ను సరి చేయాలి.
– శ్రీధర్, వరసిద్ధినగర్ సొసైటీ, కోతిరాంపూర్

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వెంకటేశ్వర్లు, డీఈ, సెల్ నం.: 8919923123

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 94400 77555

పంటల మద్దతు ధర పెంపుపై హర్షం



ప్రధాని, కేంద్ర మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కార్యకర్తలు

కరీంనగర్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం పంటలకు కనీస మద్దతు ధరను పెంచడంపై బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం చామనపల్లిలో సంబరాలు నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్‌కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. వానాకాలం సీజన్‌లో 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతులకు గిట్టుబాటవుతుందని బీజేపీ మండలాధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్‌కుమార్ అన్నారు. రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు దాసరి రమణారెడ్డి, గాండ్ల గోపాల్, దూడం శ్రీనివాస్, ఎం.దేవేందర్, పి.శ్రీనివాస్‌యాదవ్, సునీల్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల ర్యాలీ



కరీంనగర్‌టౌన్: అహల్యాబాయి హోల్కర్ జయంతిని పురస్కరించుకొని బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ.. అహల్యాబాయి గొప్ప భారత మహారాణి అని కొనియాడారు. నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, కన్నబోయిన ఓదెలు, వాసాల రమేశ్, దుర్శెట్టి సంపత్, దూలం కళ్యాణ్, పుప్పాల రఘు, దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, రాపర్తి ప్రసాద్, జాడి బాల్‌రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, దుబాల శ్రీనివాస్, బండ రమణారెడ్డి, లడ్డు ముందాడా, శ్రీనివాస్, ఉగులే సుధాకర్, చొప్పరి జయశ్రీ, బండ సుమ, శిల్పా వేదం, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

అహల్యాబాయికి నివాళి



నివాళి అర్పిస్తున్న నాయకులు

సప్తగిరికాలనీ(కరీంనగర్): మధ్య భారత మహారాణి అహల్యాబాయి హోల్కర్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి అయిలన్న అన్నారు. శనివారం జిల్లా కురుమ సంఘ భవనంలో అహల్యాబాయి జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీర్ల బీరయ్య, ఎలుకపెల్లి లచ్చయ్య, కర్రె రాజు, యేగుర్ల అశోక్, ఎగిత రవీందర్, జూలపల్లి రఘునందన్, మేకల నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

వాగులోకి మురుగు నీరు రాకుండా చూడాలి



కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సుధాకర్

కరీంనగర్ కార్పొరేషన్: కరీంనగర్ నుంచి వచ్చే మురుగు నీళ్లు మానేరు వాగులోకి రాకుండా చర్యలు తీసుకోవాలని బొమ్మకల్ మాజీ ఎంపీటీసీ దాది సుధాకర్ పటేల్ విజ్ఞప్తి చేశారు. శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీళ్లు మానేరు వాగులోకి మళ్లించడంతో సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. వాగు సమీపంలో ఉన్న బొమ్మకల్ ప్రాంత రైతులు పంట నష్టపోయే పరిస్థితులున్నాయని, భూగర్భజలాలు కలుషితమవుతున్నాయని చెప్పారు. ఫలితంగా పంటలు కూడా పండలేని దుస్థితి నెలకొందన్నారు. నగరం నుంచి వస్తున్న మురుగునీటిని మళ్లించడానికి, డ్రైనేజీ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. బొమ్మకల్ రైతులు వెళ్లేందుకు సీసీ రోడ్డు వేయాలని కోరారు.

హామీలు అమలు చేయాలి



ఇందిరాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న ఉద్యమకారులు

విద్యానగర్(కరీంనగర్): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ శనివారం కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారులు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, మహిళా అధ్యక్షురాలు, పోతు జ్యోతిరెడ్డి, జంగపల్లి కుమార్, ఉత్తర తెలంగాణ మహిళా అధ్యక్షురాలు అయిల ప్రసన్న, అంజలి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

చండీయాగానికి ఆహ్వానం

విద్యానగర్(కరీంనగర్): ఎల్ఎండీకాలనీలోని తాపాల నర్సింహస్వామి ఆలయంలో ఈనెల 14, 15ల్లో నిర్వహించే చండీయాగానికి రావాలని పురమల్ల శ్రీనివాస్‌కు శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కనకం కుమారస్వామి, జ్యోతిరెడ్డి, ప్రసన్న, మాధవి, భార్గవి ఆహ్వాన పత్రం అందజేశారు.